ప్రతిఒక్కరూ ఓటును విని యోగి చుకో వాలి

◆ 12రకాల గుర్తింపు కార్డుల్లో ఏ ఒక్కదానితోనైనా ఓటు వేయొచ్చు ◆ ఉదయం 7గంటల నుంచి, సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్

◆ 48గంటలూ ఎన్నికల నియమావళి నిబంధనలు అమలు ◆ కలెక్టర్ తేజస్‌నందలాల్,ఎస్పీ రక్షితకృష్ణమూర్తి

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు

వనపర్తి, నవంబర్ 28: ఈనెల 30తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిఓటరు తన ఓటును విని యోగిచుకోవాలని కలెక్టర్, ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ పిలుపునిచ్చారు. మంగళవారం మధ్యాహ్నం ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ రక్షితాకృష్ణమూర్తితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లా ఓటర్లు ఎలాంటి ప్రలోభాలు, ఒత్తిడికు గురికాకుండా నిజాయితీగా ఓటు వేయాలని కోరారు. నవంబర్ 30 తేదీన ఉదయం 7గం టలకు పోలింగ్ ప్రారంభమై సాయింత్ర 5గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఇప్పటికే ప్రతి ఓటరుకు ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్‌తోపాటు ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేదా 12రకాల గుర్తింపు కార్డులైన ఆధార్, బ్యాంక్ పాస్ పుస్తకం, విద్య, ఉపాధి గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఉపాధిహామీ జాబ్‌కార్డు వంటి వాటిలో ఏదో ఒక గుర్తింపు కార్డు తప్పకుండా తీసుకొని రావాల్సి ఉంటుందన్నారు. సెల్‌ఫోన్‌ను 100 మీటర్ల లోపల అనుమతించకుని, అందువల్ల సెల్ ఫోన్ లేకుండా వచ్చి ఓటు వేసి పోవాలని తెలిపారు. మాక్ పోల్ అనేది ఉదయం 5:30 గంటలకు ప్రారంభమవుతుందని, పొలిటికల్ పార్టీ ఏజెంట్లు ఉదయం 5:30 గంటలోగా పోలింగ్ స్టేషన్‌లో ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. ఎన్నికల ప్రచారం సమాప్తమైందని, ఈ 48గంటలు ఎన్నికల నిబంధనలు చాలా కఠినంగా అమలు చేస్తాయమన్నారు. నేటినుంచి మద్యం దుకాణాలు మూసివేయనున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలు జరుగుతున్నట్లు దృష్టికి వస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని, అందుకు 1950 లేదా 1950 లేదా సీ విజిల్ యాప్ లేదా ఎన్నికల పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు. వచ్చిన ఫిర్యాదులు యుద్ధ ప్రాతిపదికన నిమిషాల వ్యవధిలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. అందుకు సరిపడా ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది, పోలీసు బలగాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. 30వ తేదీన ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు సెలవు ప్రకటించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికలలు ప్రశాంతంగా నిర్వహించేందుకు 296 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామన్నట్లు పేర్కొన్నారు. వంద మీటర్ల పరిధిలో,200 మీటర్లు పరిధి నిబంధనలు పాటించాలని కోరారు.

డిస్ట్రిబ్యూషన్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు

మంగళవారం సాయింత్రం 5 గంటల నుంచి ఎన్నికల నిశ్శబ్ధత ప్రారంభమైందని, ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ప్రణాళికలు అమలు చేయాలని అధికారులను వనపర్తి జిల్లా సాధారణ పరిశీలకులు సోమేష్ మిశ్రా అదేశించారు. మంగళవారం ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో పోలీస్ అబ్జర్వర్ రాజీవ్ మల్హోత్రా, వ్యయ పరిశీలకులు రాజేంద్ర సింగ్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్‌నంద లాల్ పవార్, ఎస్పీ రక్షితాకృష్ణమూర్తితో కలిసి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 48 గంటలు ఎన్నికల నిశ్శబ్ధత నిబంధనలను కఠినంగా చేయాలని ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని తెలిపారు. ఎస్.ఎస్.టి బృందాలు,ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పోలీస్ సిబ్బందితో కలిసి మరింత పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని, ఎక్కడ ఫిర్యాదు వచ్చిన నిమిషాల వ్యవధిలో చేరుకొని చేదించాలని ఆదేశించారు. .పోలింగ్ డిస్ట్రిబ్యూషన్, రిసివింగ్ కేంద్రాల వద్ద నిబంధనలకు అనుగుణంగా సాఫీగా జరిగే విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మండలంలో ఒక మొబైల్ ఆరోగ్య వాహనం అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారిని ఆదేశించారు. నోడల్ అధికారులు,సిబ్బంది విధుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన చర్యలు కఠినంగా ఉంటాయని ఆదేశించారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావు, జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారామ్,మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

మూడో ర్యాండమైజేషన్ విజయవంతం

ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన మూడో ర్యాండమైజేషన్‌ను ఐడీవోసీలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఆన్‌లైన్ వెబ్ ద్వారా పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ సిబ్బంది కేటాయింపు కూడా పూర్తయినట్లు తెలిపారు. ర్యాండమైజేషన్ ద్వారా సిబ్బందికి పోలింగ్ స్టేషన్‌ల కేటాయింపు పూర్తి చేసినట్లు తెలిపారు. మొత్తం 296 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 20 శాతం అదనంగా సిబ్బందితో కలుపుకొని 356 మంది పీవోలు, ఏపీవోలు, అంతే స్థాయిలో ఏపీవోలు, ఇద్దరేసి వోపీవోలతో ఒక పోలింగ్ టీం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఈడీఎం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

డిస్ట్రిబ్యూషన్ ఏర్పాట్లు పూర్తి చేయాలి

◆ జిల్లా ఎన్నికల పరిశీలకులు సోమేశ్ మిశ్రా

వనపర్తి, నవంబర్ 28: ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు సోమేశ్ మిశ్రా ఆదేశించారు. చిట్యాలలోని ఏఎంసీ వ్యవసాయ మార్కెట్ గోదాంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ఏర్పాట్లను కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పోలింగ్ రోజు సెక్టోరియల్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, సహాయక ప్రిసైడింగ్ అధికారులు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో కావాల్సిన ఏర్పాట్లు ఉండాలన్నారు. టేబుల్ కౌంటర్ల ఏర్పాటు, విద్యుత్ సరఫరా, సరైన మైక్ సౌండ్ సిస్టిం ఉండాలన్నారు. వాహనాల పార్కింగ్, వాహనాల రవాణా సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లను ముందస్తుగా చేస్తున్నామని సూచించారు. ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అన్నిఏర్పాట్లతో పాటు, భోజన సదుపాయం ఏర్పాటు చేస్తున్నామన్నారు. సిబ్బందికి కావాల్సిన మౌలిక సదుపాయాలు ఉండేలా అన్ని ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను అదేశించారు. కార్యక్రమంలో నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల సాధనకు సమయం కేటాయించాలి

◆ ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి సురేందర్‌రెడ్డి

వనపర్తి టౌన్, నవంబర్ 28: క్రీడాకారులు ప్రతిరోజూ క్రీడల సాధనకు సమయం కేటాయించాలని, ప్రతిభ కలిగిన క్రీడాకారులకు మంచి అవకాశాలు ఉంటాయని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి సురేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానంలో రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలకు వనపర్తి జిల్లా మహిళా జట్టును ఎంపిక చేశారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 40మంది మహిళ క్రీడాకారులు పాల్గొన్నారని, డిసెంబర్ 4నుంచి 6వ తేదీ వరకు నిజామాబాద్‌జిల్లాలోని రాష్ట్రస్థాయి సీనియర్ మహిళా కబడ్డీ పోటీల్లో జిల్లా జట్టు పాల్గొనున్నట్లు చెప్పారు. జిల్లా జట్టుకు టి.పద్మ, ఆర్.అనిత, పి.చిట్టెమ్మ, జె.జ్యోతి, పి.అనిత, ఈ.అనూష, శాంతమ్మ, జి.పవిత్ర, డి.చామంతి, సాయి శృతి, బి.శ్రీవాణి, ఎల్ నందినితోపాటు స్టాండ్ బైలుగా ఎన్ శిరీష, జి.శ్రావణి, కె.శామల, వి.కోటేశ్వరి, కే.కావ్య ఎంపికైనట్లు చెప్పారు. కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శిలు శ్రీని వాసరెడ్డి, కుర్మయ్య, పీఈటీఏ టీఎస్ జనరల్ సెక్రటరీ తిరుపతి, వ్యాయామ ఉపాధ్యాయులు నిరంజన్‌గౌడ్, కవి, శివానీ, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

జాతీయ సమైక్యత క్యాంపునకు ఎంపిక

విద్యార్థిని అభినందిస్తున్న అధ్యాపకులు

వనపర్తి టౌన్, నవంబర్ 28: ఈనెల 30నుంచి డిసెంబర్ 6వ తేదీ వరకు మహారాష్ట్రలో నిర్వహించనున్న జాతీయ సమైక్యత క్యాంపునకు వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి కె.గణేశ్ ఎంపికయ్యాడని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఎంపికైన విద్యార్థిని పూలబోకేతో కళాశాల సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధాసింగ్, యాదగిరి గౌడ్, రామకృష్ణమూర్తి, ఉమా ఉన్నారు.

జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్ అమలు

వనపర్తి టౌన్, నవంబర్ 28: వనపర్తి జిల్లా వ్యాప్తగా 144 సెక్షన్‌ను అమలు చేస్తున్నట్లు ఎస్పీ రక్షితాకృష్ణమూర్తి వెల్లడించారు. వనపర్తి జిల్లావ్యాప్తంగా ఐదుగురు లేదా అంతకన్న ఎక్కువమంది గుంపులుగుంపులుగా తిరుగవద్దని, రాజకీయ పార్టీలకు చెందిన గుర్తులు, జెండాలు, ప్లకార్డులు ప్రదర్శించవద్దని, మైక్‌లు, లౌడ్ స్పీకర్లు వాడరాదని, ధర్నాలు, రాస్తా రోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం వంటి కార్యక్రమాలు నేరంగా పరిగణించడం జరుగుతుందని వెల్లడించారు. నియోజకవర్గంలోని రేవల్లి, గోపాల్‌పేట, వనపర్తి, ఘణపురం, పెద్దమందడి, పెబ్బేర్, శ్రీరంగాపూర్, కొల్లాపూర్ నియోజకవర్గంలోని పానగల్, వీపనగండ్ల, చిన్నంబావి, దేవరకద్ర నియోజకవర్గ పరిధిలో కొత్తకోట, మదనాపూర్, మక్తల్ నియోజకవర్గంలో ఆత్మకూరు, అమరచింత మండలాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

ఈనెల 30న జరిగే సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ రక్షితాకృష్ణమూర్తి, ఎన్నికల పరిశీలకులు సోమేశ్‌మిశ్రా, రాజేశ్ మల్హోత్రా వెల్లడించారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ రక్షితాకృష్ణమూర్తితో కలిసి పోలీస్ అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. మంగళవారం రాత్రి ఆర్జీ గార్డెన్‌లో సీఏపీఎఫ్, ఉత్తరప్రదేశ్ కమాండెంట్, కర్ణాటక పోలీసులతో సమావేశం నిర్వహించారు. 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల విధివిధానాల గురించి బలగాలు, పోలింగ్ రోజు, పోలింగ్‌కు ముందురోజు ఎన్నికల తర్వాత ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా నియంత్రించే లక్ష్యంగా పనిచేయాలని అత్యవసర పరిస్థితుల్లో విదులు నిర్వహించే విధివిధానాలను వెల్లడించారు. ఈవీఎం బాక్సులను ఓటింగ్ అనంతరం వనపర్తి స్ట్రాంగ్ రూమ్ వరకు తరలించే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, డీఎస్పీ ఆనందరెడ్డి, సీఐలు, ఎస్సైలు ఉన్నారు.

రిజర్వ్‌డ్ సిబ్బందితో మాట్లాడుతున్న ఎన్నికల అధికారులు

హాజరైన రిజర్వ్ సిబ్బంది

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.

NT-314461

PLOT FOR SALE

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.

NT-314453

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794